క్లుప్తంగా

అంగన్‌వాడీ ఉద్యోగులను అవమానపరచడం సరికాదు

గజ్వేల్‌రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగులను అవమానపరిచే విధంగా ఉన్న దసరా సినిమాలోని సన్నివేశాలను తొలగించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామిలు డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన దసరా సినిమాలో అంగన్‌వాడీ టీచర్‌గా నటించిన వెన్నెల తాను పనిచేస్తున్న ప్రదేశంలో కోడి గుడ్లు, బియ్యం వంటివాటిని చోరి చేస్తున్నట్లు చూపించారని పేర్కొన్నారు. ఈ సన్నివేశాలను అంగన్‌వాడీ టీచర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, ఐసీడీఎస్‌లో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న టీచర్లను దొంగలుగా చూపిస్తూ అవమానపర్చడం సరికాదన్నారు. ప్రారంభంలో రూ.150వేతనంతో పనిచేస్తున్న తమ సేవలను గుర్తించకపోగా దొంగలుగా ముద్ర వేయడం తగదన్నారు. దసరా సినిమాలోని ఆ సన్నివేశాన్ని తొలగించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సెన్సార్ బోర్డు సభ్యులకు లేఖ రాశామని, వెంటనే ఆ సన్నివేశాన్ని తొలగించాలని, లేనిపక్షంలో సినిమాను ప్రదర్శించకుండా నిరసన కార్యక్రమాలను చేపడతామన్నారు.

పరామర్శ



శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గాజర్ల రమేశ్ తండ్రి బాలయ్య స్వగ్రామమైన మండలంలోని గుండారంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గుండారంలో సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రమేశ్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాలయ్య చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, రాజు, దేవయ్య, కత్తి అంజయ్య, రాజులు పాల్గొన్నారు.

స్థల దాతకు సన్మానం



దంపతులను సన్మానిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఆనంద్

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ అభివృద్ధికి 30గుంటల స్థలాన్ని వితరణ చేసిన ఐలేని రాధాశ్రీనివాస్ రెడ్డి దంపతులను సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ అభినందించారు. సుమారు 50లక్షల విలువ చేసే స్థలాన్ని సేవాభావంతో అందించినందుకు శాలువా కప్పి సన్మానించి కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పోచయ్య, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేశం, రాజు, శరత్, జగన్, గోపి, చిన్నారెడ్డి, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ మానస

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని జిల్లెలగడ్డలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఎంపీపీ లకావత్ మానస సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య స్వరూప, తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్ మండలం జిల్లెగడ్డ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మీర్జాపూర్ మీదుగా భల్లునాయక్ తండా వరకు బీటీరోడ్డు నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు రూ.2.10 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై ఎంపీపీ లకావత్ మానస, సర్పంచ్‌లు తరాల లత, ఇస్లావత్ రజితలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం



విద్యార్థులను సన్మానిస్తున్న చైర్‌పర్సన్

దుబ్బాక: ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదం చేస్తుందని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గోవాలో జరిగిన ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటిన మనస్విని, అక్షయ, వర్షిణిలను దుబ్బాకలో సోమవారం ఆమె ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ... దుబ్బాక పట్టణానికి చెందిన విద్యార్థినులు కరాటే పోటీల్లో గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకుడు కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారం

మర్కూక్ మండల సభలో ఎంపీపీ పాండుగౌడ్



మాట్లాడుతున్న ఎంపీపీ పాండుగౌడ్

మర్కూక్(గజ్వేల్): అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎంపీపీ పాండుగౌడ్ అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. వర్దరాజ్‌పూర్ సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ.. పలు పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన అధికారులు తమను పట్టించుకోవడం లేదని వాపోయాడు. అలాగే గ్రామాల్లో వృద్ధాప్య, వితంతు పింఛన్లు అర్హులైన వారికి రావడం లేదని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. అలాగే దామరకుంట, ఇప్పలగూడెం, వర్దరాజ్‌పూర్ గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ.. తమ గ్రామాల్లో చెరువుల్లోకి కాల్వల ద్వారా నీరు రాకపోవడంతో చెరువులు ఎండి పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, చెరువులను నింపాలని కోరారు. ఇదిలా ఉండగా అధికారుల భర్తలు, వీఆర్‌ఏలు సమావేశానికి హాజరై కుర్చీల్లో కూర్చోవడంతో స్థానిక సర్పంచ్‌ల భర్తలు అసహనం వ్యక్తం చేశారు. మండల సభలో తమకు స్థానం లేనప్పుడు ఇలాంటి వారిని ఎందుకు అనుమతిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం పరుచుకుంటూ సమస్యలు లేకుండా చూడాలని, సీఎం మండలం కాబట్టి ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. మన మండలానికి రాష్ట్రస్థాయి అవార్డులు రావడం సర్పంచ్‌లు, ఎంపీటీసీల కృషికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు దొడ్డి కొమురయ్య



చేర్యాల(సిద్దిపేట): నివాళులర్పిస్తున్న నాయకులు



నంగునూరు(సిద్దిపేట): సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): దొడ్డి కొమురయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, కురుమ సంఘ మండల అధ్యక్షుడు శవల్ల రాజయ్య అన్నారు. సోమవారం దొడ్డి కొమురయ్య 96వ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంగడిబజారులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మీస పార్వతి, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు భూమయ్య, నాయకులు గూడెపు సుదర్శన్, బండారి సిద్ధులు, బీర్ల అయ్యాలం, సకినాల బాల్‌రాజు, జహులామద్దీన్, బండారి రాజు, ఆంజనేయులు, బాల్‌రాజు, సిద్దిరాం భద్రయ్య, యాదయ్య, రాములు, రాజు, ఐలయ్య, కనకయ్య, నర్సయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన వీరుడు దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కొమురయ్య 96వ జయంతి పురస్కరించుకొని సోమవారం సిద్దన్నపేటలో వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని ఎల్లారెడ్డిపేటలో కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య, సంఘం నాయకులు స్వామి, అశోక్, శ్రీనివాస్, పరశురాములు, ప్రవీన్, రాజు, రమేశ్, అరవింద్ పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ చంద్రమోహన్‌యాదవ్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి పల్లకీసేవ



స్వామివారి పల్లకీ సేవలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన సింహవాహన సేవలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి పది విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు రావాలని స్వామిని ప్రార్థించారు. ఆలయ అర్చకుడు శేషం మధుసూదనాచారి ఘన సత్కారం చేశారు.

వైభవంగా రథోత్సవం



రథాన్ని ఊరేగిస్తున్న భక్తులు

దుబ్బాక: దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందూప్రియాల్‌లో జరుగుతున్న సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారిని రథంపై భక్తులు ఘనంగా ఊరేగించారు. బాలికల కోలాటాల మధ్య స్వామి శోభాయాత్ర కనుల పండువగా సాగింది. వైదిక నిర్వాహకుడు శ్రీ పుష్ప యాగం, ఉద్వాసన బలులు, సప్తవర్ణ ఏకాంత సేవ, పూర్ణాహుతి కార్యక్రమాలు చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

దుండగులను శిక్షించాలి

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని వెలికట్ట శివారులో రాజీవ్ రహదారిపై ఉన్న జనగామ క్రాస్ రోడ్డుపై సోమవారం ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిపల్లి శివాజీపై దాడిని నిరసిస్తూ పీఏసీఎస్ డైరెక్టరు సురేందర్‌రావు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్‌రావు మాట్లాడుతూ.. చిట్టి శివాజి ఆరె కుల సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. దాడికి పాల్పడిన దుండగుడు లింగంపల్లి కిషన్‌రావు, అతని అనుచరులను కఠినంగా శిక్షిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగారావు, వెంకటరమణ, వీరయ్య, పురుశోత్తం, శ్రీనివాస్, నరేందర్, రాజేశ్వర్‌రావు, సతీశ్, బాలయ్య, సంపత్, కనకారావు, ముత్యంరావు పాల్గొన్నారు.

శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



గజ్వేల్‌లో ఛత్రపతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



దుబ్బాకటౌన్: శివాజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న చైర్‌పర్సన్ వనిత

గజ్వేల్: ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా సోమవారం గజ్వేల్‌లో ఆయన విగ్రహానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఛత్రపతి శివాజీ స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గంగిశెట్టి చందనారవీందర్, నాయకులు సుంకరి బాల్‌కుమార్, సందీప్, భగత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పిట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: పట్టణంలోని శివాజీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆస యాదగిరి, దేవుని లలిత, కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, రేకులకుంట ఆలయ కమిటీ చైర్మన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించొద్దు

హుస్నాబాద్: రైతులు పండించిన పంటను దళారులను ఆశ్రయించకుండా నేరుగా మార్కెట్‌యార్డులో అమ్మకాలు జరపాలని జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. వ్యాపారులు బహిరంగ దుకాణాల ద్వారా కొనుగోలు చేయకుండా మార్కెట్ యార్డులోనే క్రయ విక్రయాలు జరుపాలన్నారు. మార్కెట్లో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని, మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రజిత, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పేదల సంక్షేమమే ధ్యేయం



చెక్కు అందజేస్తున్న యాదగిరి

మద్దూరు(హుస్నాబాద్): పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతోందని బీఆర్‌ఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు యాదగిరి అన్నారు. సోమవారం దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామ పరిధి సిబ్బి తండాకు చెందిన నగవత్ లచ్చిరాం, కూటిగల్ గ్రామానికి చెందిన సిరిమల్లె శ్రీనివాస్‌లకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో కూటిగల్ సర్పంచ్ బాలమణి, బీఆర్‌ఎస్ నాయకులు కలారాం, దీప్లానాయక్ పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో తహసీల్దార్ పూజలు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలో సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారంతో వైభవంగా ముగిశాయి. సీతారాములకు తహసీల్దార్ ఆశాజ్యోతి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

సిద్దిపేటకమాన్: ఈ నెల 6న నిర్వహించనున్న శ్రీ వీర హనుమాన్ విజయయాత్ర బైక్‌ర్యాలీని జయప్రదం చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. సోమవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. రంగధాంపల్లి హనుమాన్ ఆలయం నుంచి ఉదయం 9.30 గంటలకు ఈ బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీలో యువకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో నరేశ్, నాగేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీటీరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని మైసమ్మవాగుతండా వయా గొల్లపల్లి, చెరువుముందుతండాల మీదుగా 3కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణానికి సుమారుగా రూ.2.25కోట్లు, కుందనవానిపల్లి వయా టూ గండిపల్లి ఎక్స్‌రోడ్డు వయా చౌటకుంటతండా, సీతారాంతండా మీదుగా 2.7కిలోమీటర్ల మేర సుమారుగా రూ.1.95కోట్లతో బీటీరోడ్డు నిర్మాణానికి నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. అదేవిధంగా హుస్నాబాద్‌లో నిర్మాణ దశలో ఉన్నటువంటి గిరిజన భవన నిర్మాణానికి అదనంగా రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, మంత్రి హరీశ్‌రావులకు ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ మంగ, సర్పంచ్‌లు రవీందర్‌నాయక్, దినేష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సాంబరాజులతో పాటు గిరిజన తండాల నాయకులు, ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

హైస్కూల్లో భూసార పరీక్షలపై అవగాహన

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని ఖమ్మంపల్లి హైస్కూల్లో సోమవారం 8, 9వ తరగతి విద్యార్థులకు భూసార పరీక్షలపై సైన్సు ఉపాధ్యాయుడు దేవయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం భూసార పరీక్షలు చేసుకుంటూ పంటలను సాగు చేయడంతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. భూమి సారవంతంగా ఉన్నప్పుడు తెగుళ్ల బాధలు ఉండవన్నారు. అనంతరం తేనె టీగల పెంపకం ఇతరాత్ర అంశాలపై విదార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చాలీసా పారాయణంలో భాగస్వాములు కావాలి



పారాయణం చేస్తున్న భక్తులు

గజ్వేల్‌రూరల్: హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. హనుమాన్ విజయోత్సవం నాటికి లక్ష హనుమాన్ చాలీసా పారాయణం పూర్తి చేయాలనే సంకల్పంతో శ్రీరామకోటి భక్తసమాజం ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణాలయ ఆవరణలో గల రామాలయంలో సోమవారం చాలీసా పారాయణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న ఈ మహాయజ్ఞంలో ప్రజలు, భక్తులు భాగస్వాములు కావాలన్నారు. ఐదురోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రం, వెంకటేశం, రాములు, శివకుమార్, లక్ష్మయ్య, మధుసూదన్, సుందర సత్సంగ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సొసైటీపై ఆరోపణలు చేస్తే సహించం



మాట్లాడుతున్న డైరెక్టర్లు

మద్దూరు(హుస్నాబాద్): ఇటీవల రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలతమల్లేశం, దూల్మిట్ట మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద యాదగిరి, పలువురు డైరెక్టర్లతో కలిసి నారోజు శ్రీనివాస్ మాట్లాడారు. మార్చి 27న సొసైటీ పాలకమండలి సమావేశం ఏర్పాటు చేసుకున్నామని, ఏడాది కాలంగా సొసైటీకి వచ్చిన ఆదాయ, వ్యయాలపై లెక్కలు చూపించే క్రమంలో కొంతమంది డైరెక్టర్లు వ్యక్తిగత పనులపై సమావేశం నుంచి వెళ్లిపోయారు. 29న సమావేశం ఏర్పాటు చేసుకున్నా పూర్తి స్థాయిలో పాలకవర్గం హాజరుకాకపోవడంతో సోమవారం మరోసారి పాలకవర్గ సభ్యులు సమావేశమై ఏడాది వ్యవధిలో జరిగిన ఆదాయ, వ్యయాలపై సమగ్రంగా రికార్డులను పరిశీలించామన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు జరుగలేదని నిర్ధారించుకున్నామన్నారు. సొసైటీపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సీఈవో శ్రీధర్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం



రాంపల్లిలో రోడ్లు ఊడ్చుతున్న వలంటీర్లు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గ, రాంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న సిద్దిపేట డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 4, 7 వలంటీర్లు శ్రమదానం ద్వారా వీధులను శుభ్రం చేశారు. రాంపల్లిలో ఇంటింటా తిరుగుతూ సమస్యలు, వ్యాధుల తీరులు రికార్డు చేశారు. రోడ్లను శుభ్రం చేస్తూ చెత్తను బయటకు తీసుకెళ్లారు. ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్‌ను సందర్శించిన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. వ్యాధుల తీవ్రతలను ముందుగా గుర్తిస్తూ జాగ్రత్తలు పాటించడంతో తగ్గించుకోవచ్చన్నారు. క్యాంపు నిర్వహణ సామాజిక బాధ్యతలను నేర్పుతుందన్నారు. గుండెనొప్పి రావడంతో సీపీఆర్ ద్వారా ప్రాణాలను కాపాడుకునే విషయంపై క్షున్నంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, రిటైర్డు లెక్చరర్ చెప్పెల హరినాథశర్మ, ప్రోగ్రాం ఆఫీసర్లు పల్లవి, రాణి, నాయకులు సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివకుమార్



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రుద్రోజు శివకుమార్ అన్నారు. ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె పల్లెకూ ఓబీసీ ఇంటింటికీ బీజేపీకి సంబంధించిన వాల్‌పోస్టర్ సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 6 నుంచి సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రతి పల్లెకూ వెళ్లి పీఎం మోదీ పాలనపై వివరించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలుపనున్నట్లు తెలిపారు. పల్లె పల్లెకూ ఓబీసీ, ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లేశం, నాయకులు నరేశ్, వేణుగోపాల్, సతీశ్, కనకయ్య, సత్తయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజానికి కృషి చేయాలి

జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



గర్భిణికి పండ్లు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

చిన్నకోడూరు(సిద్దిపేట): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం మహిళల చేతుల్లోనే ఉందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. పోషణ్ పక్షోత్సవంలో భాగంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రతీ రోజు ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో చేసిన ఆహారం తీసుకుంటే పోషకాలు అందుతాయని, రక్తహీనత తగ్గి, హిమోగ్లోబిన్ శాతం పెంపునకు కృషి చేస్తుందన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాం, సామూహిక సీమంతాలు చేశారు. పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సీడీపీఓ రమాదేవి, ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షుడు పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్ సదానందం గౌడ్, సర్పంచ్‌లు ఉమేశ్‌చంద్ర, ఎల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు, మహిళలు ఉన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మిరుదొడ్డి(దుబ్బాక): మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య



నంగునూరు(సిద్దిపేట): గట్లమల్యాలలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



చేర్యాల(సిద్దిపేట): సర్టిఫికెట్లు అందిస్తున్న కౌన్సిలర్ సతీశ్‌గౌడ్

మిరుదొడ్డి(దుబ్బాక): అంగన్‌వాడీ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య కోరారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో సోమవారం పోషణ పక్షం సెక్టార్ లెవల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల్లో రక్తహీనతను నివారించడానికి ఆకుకూరలు, ఐరన్ వంటి పోషక పదార్థాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ, పీహెచ్‌సీ డాక్టర్ సాయి తేజశ్విని, పోషన్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట్‌ప్రసాద్, దుబ్బాక పోషణ్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ బుజ్జమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశకార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకునేలా అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు తిప్పని రమేశ్ అన్నారు. సోమవారం గట్లమల్యాలలో చిరుధాన్యాలపై మహిళలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప, డాక్టర్ అంజలిరెడ్డి, వీర్యానాయక్, ఏఎన్ఎం సామ్రాజ్యం, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, రమణ, పూజిత తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కేశనాయక్‌తండా గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీఓ జయమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు తప్పనిసరిగా అంగన్‌వాడీల్లో అందించే పోషకాహారం తినాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భానోతు రవీందర్, ఉప సర్పంచ్ లావ్యుడి భాస్కర్, పంచాయతీ కార్యదర్శి మహేశ్, సూపర్‌వైజర్లు సుజాత, రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): అనేక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు భోజనంలో భాగం కావాలని వర్గల్ ఎంపీపీ లతరమేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని సామలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీటీచర్ బాలమణి పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని 12 వార్డు పరిధిలో గల శివాలయం వీధి 6వ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్ పాల్గొని చిన్నారులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో టీచర్ దూలం శోభ, ఆయా బాల్‌లక్ష్మి, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.